


మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శనివారం | 29 | జూలై | 2023 | పేజీలు : 8


# పిఎంఎఫ్ఎంఇ యూనిట్లను పరిశీలించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, జులై 28 (మనం న్యూస్): సంకెపల్లి, రుద్రవరం ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటు ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం కింద లబ్ధిదారులు నెలకొల్పి విజయవంతంగా నిర్వహిస్తోన్న యూనిట్ లను కలెక్టర్ అనురాగ్ జయంతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందం ్భంగా లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ యూనిట్ ఎట్లా నడుస్తుందని, యూనిట్ స్థాపన, ప్రతి నెలా వస్తోన్న ఆదాయం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు ఎక్కువ ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిజ్ఞానం ఉన్నవారికి ఆధునికతను జోడించి వ్యాపారాన్ని సమున్నత స్థాయికి తీసుకెళ్లడానికి సంకల్పించినట్లు తెలిపారు. యువత ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల స్థాపనకు ముందు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాం గం అన్ని విధాలుగా అండగా ఉంటుంద న్నారు. జిల్లాలో పీఎంఎఫ్ఎంఈ పై నిర్వ హించే అవగాహన కార్యక్రమాలకు లబ్ధిదా రులను ఆహ్వానిస్తామని, ఆయా సందర్భా ల్లో హాజరై అనుభవ పాఠాలు, విజయగా ధలు ప్రజలతో పంచుకోవాలని తద్వారా మరింత మందికి ఈ స్కీం కింద యూనిట్ లను స్థాపించేందుకు ముందుకు వస్తారని తెలిపారు.

# కల్వాల ప్రాజెక్ట్ పరిశీలించిన ఎమ్మెల్సీ, కలెక్టర్



శంకరపట్నం, జులై 28 (మనం న్యూస్): శంకరపట్నం మండలం కల్వాల ప్రాజెక్టుకు గండి పడగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.గోపి, సిపి.సుబ్బారాయుడులు శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవిన్యూ డివిజనల్ అధికారి హరి సింగ్, జెడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ గూడూరి శ్రీనివాసరావు, ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

# అధైర్యపడవద్దు ప్రభుత్వం అదుకుంటుంది



**-ప్రభుత్వపరంగా సాయం అందించేందుకు కృషిచేస్తా**

**- పొలాల్లో ఇసుక మేటలపై సర్వే చేయాలని కలెక్టర్‌ను కోరుతాం**

**- పంటలు ఎండిపోకుండా విద్యుత్ పునపుద్ధరించాలి**

**- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్**



మంథని,జూలై 28 మనం న్యూస్ : ప్రకృతి ఇబ్బంది పెట్టినా ప్రభుత్వం ఆదుకునే ఆలోచనలో ఉందని,రైతులు,ప్రజలు అధైర్యపడవద్దని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధుకర్ అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో మానేరునది ఉప్పొంగి వరద ముంపుకు గురైన మంథని మండలం అడవిసోమన్‌పల్లి, నాగేపల్లి, చినర్న ఓదాల గ్రామాల్లో ఆయన పర్యటించి వరదలో మునిగిపోయిన పంటపొలాలను,గృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ ఉహించని రీతిలో ఈసారి భారీ వర్షాలు కురిశాయని, కరీంనగర్,వరంగల్ లాంటి పట్టణాలను వరద నీరు ముంచెత్తిందని ఆయన తెలిపారు. భూపాలపల్లి జిల్లాలోని మోరించవాగు ఉప్పొంగి ప్రవహించడంతోనే ఈ ప్రాంతానికి వరద తాకిడికి గురై కొంత నష్టం జరిగిందని ఆయన వివరించారు. పంట పొలాలను వరదలు ముంచెత్తి ఇసుక మేటలు వేశామో ఆ ప్రాంతాల్లో సర్వే చేయించాలని జిల్లా కలెక్టర్‌ను కోరనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఇప్పటికే పంట పొలాలను వరదలు ముంచెత్తి నష్టం నష్టం చేశాయని,కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని,వరదలో మునిగిపోకుండా ఉన్న పంటలు ఎండిపోకుండా విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. వరదలో ఇబ్బందులు పడ్డ రైతులు, ప్రజలను ఆదుకునే విధంగా తనవంతు కృషిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారని,ఈ క్రమంలో మంత్రులు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని,ఈ ప్రాంతంలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా చూశామన్నారు. వరద ముంపుతో నష్టపోయిన వారికి ప్రభుత్వపరంగా సాయం అందించేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొం డ శంకర్,సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,ఆకుల కిరణ్,ఏగోలపు శంకర్‌గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరెడ్డి,ఎంపీటీసీ తిరుపతి,సర్పంచ్‌లు ఎడ్ల పద్మ బాపు,కెక్కర్ల సునీత సత్యనారాయణ,వేముల లక్ష్మయ్య,బిఆర్ఎస్ మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## రహదారులను మరమ్మతు చేసి రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలి

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి**



ఇల్లందకుంట, జులై 28 (మనం న్యూస్)ః భారీ వర్షాల కారణంగా పలు గ్రామాల వెళ్లే రహదారులు తెగిపోవడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే అధికారులు స్పందించి రహదారులను మరమ్మత్తు చేసి రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరెడ్డి రమణారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వరద ప్రాంతాలను పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్షాల కారణంగా అష్టదిగ్బంధంలో ఉన్న పాతర్లపల్లి గ్రామానికి రెండు వైపులా రహదారి తెగిపోయి నిత్యావసర వస్తువులు లేక ప్రజలు పస్తులుండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి తూతూ మంత్రంగా కాకుండా శాశ్వత రోడ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం వర్షాల వలన పాతర్లపల్లికి ఇతర గ్రామాలతో అనుసంధానం తెగిపోతున్న నేపథ్యంలో శాశ్వతంగా నాణ్యమైన రోడ్లను నిర్మించాలన్నారు. అలాగే నాగంపేట, టేకుర్తి గ్రామాలతో పాటు చిన్న కోమటిపల్లి శాయంపేట గ్రామాల మధ్య రోడ్లు తెగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే స్పందించి రోడ్లను త్వరితగతిన పూర్తి చేసి రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కదంపూర్‌లో వైద్య శిబిరం ఏర్పాటు



సుల్తానాబాద్,జూలై 28 మనం న్యూస్ ః సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క వైద్యాధికారి డా. సృజన్ ఆధ్వర్యంలో శుక్రవారం కదంబపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరమును గ్రామసర్పంచ్ కోడం సురేఖ అజయ్ పారంభించారు. ఈ వైద్య శిబిరంలో డా. సంతోష్ అనారోగ్యం ఉన్న గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వయించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు, వైద్యాధికారి డా.సంతోష్,పంచాయతీ కార్యదర్శి సుజాత,సూపర్ వైజర్ వెంకటరెడ్డి,ఎఎన్ఎం లు పద్మ,రాజుబాయ్,ఆశా రాజేశ్వరి పాల్గొన్నారు.

# ప్రారంభమైన నెలరోజులకే పగుళ్లా..?

**- కేబుల్ బ్రిడ్జి నాసిరకం పనులకు మంత్రి గంగుల నైతిక బాధ్యత వహించాలి**

**: సిపిఐ నగర కార్యదర్శి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి రాజు**





కరీంనగర్, జులై 28 (మనం న్యూస్)ః నగరంలో నిర్మించిన కేబుల్ బ్రిడ్జిని తక్కువ సమయంలో అందుబాటులోకి తెచ్చామని గొప్పలు చెబుతున్న మంత్రి గంగుల కమలాకర్ కేబుల్ బ్రిడ్జి రోడ్డు, సైడ్ గోడ పగుళ్లపై సమాధానం చెప్పాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని, సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతున్నామని ప్రగల్భాలు పలుకుతున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఈ నాసిరకం పనుల పట్ల ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పనుల నిర్వహణ పట్ల సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే కాంట్రాక్టర్ ఇష్టారీతిన నాసిరకం పనులు నిర్వహించారని ఆరోపించారు. పూర్తి లోపభూయిష్టంగా పనులు నిర్వహించిన కారణంగానే ప్రారంభించిన నెల రోజులకే రోడ్డు కుంగిపోయిందని, సైడ్ గోడలు పగుళ్లు బారాయని వారు పేర్కొన్నారు. నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించిన ఇంజనీరింగ్ అధికారులపై శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎక్కడ చూసినా నాసిరకంగా ఉన్నాయని ప్రజా ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం కనబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్డుకోవలసిన అధికారులే అవినీతికి పాల్పడుతూ పనుల్లో నాణ్యత లేకుండా జేబులనింపుకోవడం సిగ్గుచేటని ఆరోపించారు. కేబుల్ బ్రిడ్జి పనులపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని దీనికి బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని, నాసిరకం పనులను ప్రోత్సహించిన మంత్రిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఇంకా ఎన్ని సంవత్సరాలు నష్టపోవాలి..?

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి**



మంథని,జూలై 28 మనం న్యూస్ ః మంథని మండలంలోని సోమనపల్లి,మల్లారం,నాగేపల్లి గ్రామాలలో శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి పర్యటించారు. నష్టంపోయిన రైతులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మంథని నియోజకవర్గ ప్రజలు వర్షాలతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని ఇంకా ఎన్ని సంవ్సరాలు రైతులు నష్టపోవాలనీ కేసీఆర్‌ను ఈ సందర్భంగా ప్రశ్నించారు. వ్యాపారులు,రైతులు పొలాలు,ఇల్లు మునిగిపోతున్న అధికారులు,ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. గత సంవత్సరం మంథని పట్టణం పూర్తిగా మునిగి తీవ్ర నష్టం జరిగితే ఒక రూపాయి నష్టపరిహారం చెల్లించలేదనీ ఒకరిని దూషించుకునే ప్రజాప్రతినిధులు మంథని ప్రాంత ప్రజలకు న్యాయం చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారనీ అన్నారు. వెంటనే ప్రభుత్వం మంథని నియోజకవర్గనికి శాశ్వత పరిష్కారం చూపించాలని లేని పక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు విరబోయిన రాజేందర్,ఐటీ సోషల్ మీడియా అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ తోట్ల రాజు,సీనియర్ నాయకులు కోరబోయిన మల్లిక్,సోషల్ మీడియా ఇంచార్జ్ గుమ్మడి నవీన్,ఎస్ సీ మోర్చా జిల్లా కార్యదర్శి కాశిపేట మల్లేష్,బిజేవైఎం మంథని పట్టణ అధ్యక్షులు బుర్ర రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వర్ష నష్టాన్ని అంచనా వేసి, పరిహారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**కలెక్టర్ యాస్మిన్ బాషా**



జగిత్యాల, జులై 28 (మనం న్యూస్)ః వర్షాల వలన దెబ్బతిన్న ప్రాంతాలలో మరమ్మతులు, పునరావాస కార్యక్రమాలు చేపట్టడంతో పాటు నష్టాన్ని అంచనా వేసి, పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 3 రోజుల నుండి జిల్లాలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు, కాలనీలు, వీధుల్లో వర్షపు నీటితో రోడ్లు, మురికి కాలువల్లో నీటి నిల్వలు చేరడం జరిగాయని, వాటిని తొలగించే పనులు చేపట్టి వ్యాధులు ప్రబలకుండా రసాయనాలు స్ప్రే చేయాలని అన్నారు. వివిధ గ్రామాలు, పట్టణాలకు వెళ్ళే రహదారులను పరిశీలించి దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను పరిశీలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు రవాణాకు అంతరాయం కలుగకుండా చేపట్టాలని అన్నారు. పంచాయతి రాజ్, రోడ్లు భవనాలు, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులు వారి అధీనంలోని రోడ్ల పరిస్థితులు పరిశీలించి దెబ్బతిన్న ప్రాంతాలలో ఎస్టిమేట్ లు తయారు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని, దెబ్బతిన్న విద్యుత్ పోల్స్ సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలు త్వరితగతిన నిర్వహించాలని, ఫాగింగ్, పిచికారి చేపట్టాలని, నీటి నిల్వ ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై టాం టాం ద్వారా తెలియజేయాలని, వసతి గృహాల్లోని విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రాలలోని పిలల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించి, వేడి భోజనం, వేడి చేసి చల్లార్చిన నీటినీ వడబోసి తాగే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంటురోగాలు ప్రబలకుండా అవసరమైన ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. హై రిస్క్ ప్రాంతాల్లోని ప్రజలను ఆరోగ్యం విషయంలో అప్రమత్తం చేయాలని స్థానిక సర్పంచుల సహకారంతో క్యాంపులు నిర్వహించాలని, త్రాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, పైపు లైన్ లీకేజీలను గుర్తించి సరిచేయాలని మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన సహాయ పునరావాస కేంద్రాలలోని ప్రజలకు సరైన సమయంలో భోజన సౌకర్యాలు, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించే విధంగా పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్లకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, టి.ఎస్. దివాకర, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుబ్బారాయుడు

మంచిర్యాల, జులై 28 (మనం న్యూస్): జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సి. సుబ్బారాయుడు అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారులు, ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లాలో చేపట్టవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రభావిత, ముంపు ప్రాంతాలలో ప్రజలకు అనారోగ్య సమస్యలు ఉన్న వారు కంట్రోల్ రూమ్ ఫోన్ నంబరు 7671001703 లో సంప్రదించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యాధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ 24 గంటల పాటు వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బందికి సెలవులు రద్దు చేయడం జరిగిందని, అత్యవసర సేవలలో వెంటనే స్పందిస్తూ ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. అన్ని రకాల మందులను ఆశ కార్యకర్త వరకు అందజేయాలని, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో 21 ఆరోగ్య కేంద్రాలలో ఎపిడమిక్ సెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కార్యాలయంలో డి.ఎస్.ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని, ఈ సెల్స్ 24 గంటలు పని చేస్తాయని తెలిపారు. జిల్లాలో 27 వరద ప్రభావిత గ్రామాలను గుర్తించడం జరిగిందని, ఈ క్రమంలో హై రిస్క్ గ్రామాల నుండి 17 మంది గర్భవతులను ఆసుపత్రులకు తరలించడం జరిగిందని, వీరిలో 8 మంది ప్రసవించగా మిగతా 9 మందిని వారి ప్రసవ తేదీ ప్రకారంగా పర్యవేక్షించడం



జరుగుతుందని, చెన్నూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో 4 మంది, బెల్లంపల్లిలోని ఆసుపత్రిలో 2 మంది, జిల్లా ఆసుపత్రిలో 3 మంది ప్రసవించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వరద ప్రభావిత గ్రామాలలోని ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని, వైద్య సిబ్బంది సహాయక సిబ్బంది శిబిరాలకు హాజరు కావాలని ఆదేశించారు. జిల్లాలోని 36 పునరావాస కేంద్రాలలో వైద్యాధికారులు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బందితో వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం విషయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, మునిసిపల్ సిబ్బంది సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం కావడంతో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత అవశ్యకతపై వివరించాలని, కీటక జనిత వ్యాధులు, మలేరియా, డెంగ్యూ ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు తమ పరిధిలో వ్యాధులను గుర్తించడంతో పాటు ప్రబలకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, కాచి చల్లార్చి వడపోసిన మంచినీటిని త్రాగాలని, గర్భవతులు, పిల్లలు, వృద్ధులు అత్యవసరమైతేనే బయటకు రావాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు, ఓడోమాస్ క్రీములు వినియోగించాలని, దోమల వృద్ధిని నిరోధించే విధంగా పారిశుద్ధ్య చర్యలు పాటించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించి విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆరోగ్య సమస్య ఉన్న వెంటనే సమీప వైద్యాధికారులను సంప్రదించాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పాముకాటు, తేలుకాటు మందులు అందుబాటులో ఉంచుకోవాలని, అన్ని గ్రామాలలో ఓ ఆర్ ఎస్ ను నిల్వ ఉంచుకోవాలని, త్రాగునీటి వనరులలో క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. అంటూ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పర్యవేక్షకులు విశ్వేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అశాస్త్రీయ పనుల వల్లే కాలనీలు ముంపుకు గురయ్యాయి

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి మహేందర్ రెడ్డి

సిరిసిల్ల, జులై 28 (మనం న్యూస్): అశాస్త్రీయ పనుల నిర్వహణ కారణంగానే సిరిసిల్లలోని కాలనీలు ముంపుకు గురయ్యాయని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కెకె.మహేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. భారీ వర్షాలకు సిరిసిల్ల పట్టణం జలమయం కావడంపై శుక్రవారం డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులతో కలిసి సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం జలవిలయంగా మారి సగం పట్టణం ముంపునకు గురికావడం, ప్రజలు తీవ్రనష్టాలకు గురికావడం బాధాకరమన్నారు. స్థానిక శాసన సభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ పోలీసుల పహారాలో వచ్చి వెళుతుంటే ప్రజల కష్టనష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. బోనాల, ఈదుల, చంద్రవంక చెరువులు ఎక్కడుంటాయో మంత్రికి తెలియదని, ప్రధానంగా ఈ చెరువుల ప్రభావం సిరిసిల్ల పట్టణం పై ఉంటుందన్న విషయం కూడా ఆయనకు అవగాహన లేదన్నారు. గ్రామాలను మున్సిపాలిటీలో కలిపి విలీనం చేసి పన్నులు పెంచితే అభివృద్ధి కాదన్నారు. గత తప్పిదాల అనుభవాలను పట్టించుకోకపోవడం వల్లే సర్దార్ నగర్, అశోక్ నగర్, వెంకంపేట, అంబికా నగర్, శాంతినగర్, శ్రీనగర్ కాలనీ మొదలైన అనేక ప్రాంతాలతో సగం పట్టణం ముంపునకు గురైందన్నారు. అశాస్త్రీయ విధానం, అసంతృప్తి పనులతో ప్రమాదం జరిగిందన్నారు. ఆదాయ వనరులు, రాజకీయ లబ్ది కోసమే ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందన్నారు. చిన్న బోనాల చెరువుకు చాలా కాలం క్రితమే బుంగ పడిందని, దానిని పోడ్చాలన్న దానిపై ప్రజల గోడును పట్టించుకోకపోవడం, మున్సిపల్ అధికారులు, మైనర్ ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంతో బొంగను పూర్చకపోవడం వల్ల బోనాల చెరువు తెగి ప్రజలకు అపార నష్టం జరిగిందన్నారు. సిరిసిల్ల పట్టణాన్ని డల్లోస్ చేయడం ఏమో కానీ సామాన్యుల ఇళ్లలోకి నీరు వచ్చి బియ్యాం, బట్టలు, ఎలక్ట్రానిక్ వస్తువులు సర్వం నీటిలో కొట్టుకుపోయాయన్నారు. మోడల్ ధోబి




గాట్ కట్టామని ప్రచారం చేసుకున్నారని దాని చుట్టూ ప్రహరీ లేక జలమయం అయిందన్నారు. వర్షాలకు రీ డిజైన్ పేరిట వేసిన చెక్ డాములు కొట్టుకపోయాయన్నారు. మున్సిపల్ ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఊకదంపుడు ఉపన్యాసాలు, ప్రజలను ఓట్ల యంత్రాలుగా ఆడుకుంటూ జలవిలయంలో ప్రజల కష్టాలు పాలుపంచుకోవడం లేదన్నారు. ఆయన రాజకీయాలు చేసుకోనివ్వండి కానీ ప్రజలను పట్టించుకోవాలని అది చేతకాని పక్షంలో రాజీనామా చేయాలని మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్, మాజీ డిసిసి అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, ఎస్సీ సెల్ నాయకులు ఆకులూరి బాలరాజు, సిరిసిల్ల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సూర్య దేవరాజు తదితరులు పాల్గొన్నారు.




## వరద బాధితుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం

జమ్మికుంట, జులై 28 మనం న్యూస్): జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలోని పునరావాస కేంద్రంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనజవేరియా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 81 మంది వలస కూలీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, వర్షాకాలంలో సంభవించే వ్యాధులపై వారికి అవగాహన నిర్వహించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు వైద్య శిబిరాన్ని పర్యవేక్షించడంతోపాటు వరల్ హెపటైటిస్ డే సందర్భంగా హెపటైటిస్ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ సర్పంచ్ జక్కెన శ్రీలత,ఎంపీటీసీ మర్రి మల్లేశం,ఎంపీవో సతీష్ రావు శంకర్ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,పబ్బు రవీందర్ హెల్త్ ఎడ్యుకేటర్ సూపర్వైజర్స్ సరూప, సదానందం ఆరోగ్య శాఖ సిబ్బంది స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బిఆర్ఎస్ నాయకుని చేయూత



జమ్మికుంట, జులై 28 (మనం న్యూస్): నిరాటంకంగా కురిసిన భారీ వర్షాలకు 22వ వార్డులోకి వరద నీరు చేరడంతో ఆ కాలనీలోని సుమారు 30 కుటుంబాలకు ఆ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద రాజేష్ చేయూతనందించారు. భారీ వర్షాల కారణంగా నీట మునిగిన వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సమయంలో తన వంతు సహాయంగా మూడు కుటుంబాలకు పది కిలోల చొప్పున బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎర్ర వంశీ, కనకం రత్నాకర్, వడ్లూరి సంపత్, గుల్లి దామోదర్, రామగిరి అజయ్, ఎర్ర వెంకటేష్, కనకం హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

మానకొండూర్, జులై 28 (మనం న్యూస్): మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు ఆరెపల్లి పోచయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావులు శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పోచయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఉండింటి శ్యామ్సన్, ఆరెపల్లి కిరణ్, రామగిరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యల పరిష్కారంలో

# ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

## డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్



వెల్గటూర్, జులై 29 (మనం న్యూస్): ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పరిహారం అందించక ప్రతి వర్షాకాలంలో ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కల్పించడం ఆనవాయితీగా మారిందని ఎద్దేవా చేశారు. శుక్రవారం మండలంలోని చెగ్యాం గ్రామంలో గోదావరి ఉధృతి నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో పునవాసం పొందుతున్న నిర్వాసితుల కుటుంబాలను కలసి సమస్యలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎల్లంపల్లి నిర్వాసితులకు 115 మందికి పరిహారం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. నిర్వాసితుల పరిహారం విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామని ముంపు బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.సమస్యలను పరిష్కరించకపోతే కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు రంగు తిరుపతి, కాంగ్రెస్ నాయకులు రామగిరి నదయ్య, అయిట్ల రవి కుమ్మరి ఎల్లయ్య అనుమాండ్ల శ్రీను,చొప్పదండి రాజేశం, ప్రశాంత్, బియ్యాల సాయి,మోకేన అరుణ్, మారం రాజయ్య గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పూర్తిస్థాయి రక్షణ చర్యలు చేపట్టాలి

## ప్రత్యేక అధికారి హనుమంతరావు



కొమురంభీం ఆసిఫాబాద్, జులై 28 (మనం న్యూస్)ః జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద ప్రభావిత ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో ప్రజారక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ సంచాలకులు హనుమంతరావు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, ఎస్. పి. సురేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవ లక్ష్మితో కలిసి జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి వాగును, జిల్లా కలెక్టర్, ఎస్పి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుతో కలిసి సిర్పూర్ నియోజకవర్గం దహేగాం మండలంలోని పెద్దవాగు ముంపుకు గురైన ప్రాంతాలను, పెసరిగుంట గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడిన వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రానున్న 48 గంటలలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపారు. ప్రజారక్షణ కోసం అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నదులు, వాగులు ఉప్పొంగే ప్రదేశంలో వాహనదారులను, ప్రజలను అటువైపు వెళ్ళకుండా పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో సిబ్బందిని వంతెనలు, వాగుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టము, పశు సంపద నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, రెస్క్యూ బృందాలను అందుబాటులో ఉంచాలని, జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రజల సహాయార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర సేవల కోసం ప్రజలు సంప్రదించాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.



# నవాబుపేట వాగులో రైతు గల్లంతు

## పరిస్థితిని సమీక్షించిన ఎమ్మెల్యే ఒడితెల



చిగురుమామిడి, జులై 28 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామం వద్ద పొంగుతున్న ఎల్లమ్మ వాగులో పడి ఎడెల్లి రాజయ్య(50) అనే రైతు గల్లంతయ్యారు. శుక్రవారం వ్యవసాయ పనుల కోసమని వెళ్లిన సదరు రైతు ప్రమాద వశాత్తు వాగులో పడి గల్లంతయ్యాడు. ఆయన ఆచూకీ కోసం పోలీసులు, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ప్రమాద ఘటనను తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు ఒడితెల సతీష్‌కుమార్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గల్లంతైన రైతు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్లతో రాజయ్య ఆచూకీ తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయని, చెరువులు నిండి అలుగులు పారుతున్న నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వరద ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు. వ్యవసాయదారులు జాగ్రత్త వహించాలని పశువులను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.

# బాధిత కుటుంబానిన పరామర్శించిన అడ్లూరి



వెల్గటూర్, జులై 28 (మనం న్యూస్):.ధర్మపురి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజుల విజయ్ కూతురు ఆర్వి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాజారాం పల్లి లోని వారి స్వగృహం లో ఆర్వి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం అంతిమ యాత్ర లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గాజుల మల్లేశం, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,ధర్మపురి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాందెని మొగిలి,వెల్గటూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గెల్లు శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం




చిగురుమామిడి, జులై 28 (మనం న్యూస్)ః మత సామరస్యానికి ప్రతీక మొహర్రం పండుగ అని సుందరగిరి గ్రామ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ అన్నారు. గ్రామంలోని మసీదు శిథిలావస్థకు చేరుకోగా గ్రామానికి చెందిన జేరిపోతుల జయశ్రీ బాలచందర్ దంపతులు ముందుకు వచ్చి పునర్ నిర్మించడం సంతోషకరమన్నారు. శుక్రవారం మసీదు పునర్నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం రమేష్ మాట్లాడుతూ మొహర్రం పండుగ అనేది మతాలకు, కులాలకు అతీతంగా జరిగే పండగ అని కేవలం ముస్లిం సోదరులు అనే కాకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగన్నారు. గ్రామానికి చెందిన జయశ్రీ బాలచంద్ర దంపతులు మసీదును పునర్నిర్మించడం అభినందనీయమని, వారు గతంలో కూడా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని అభినందించారు. ప్రతి ఒక్కరు భారతదేశం లాంటి దేశంలో కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా దేవుళ్లను పూజించే ఆచారం ఉండడం చాలా సంతోషకరమన్నారు. భిన్నత్వం ఏకత్వం ఉన్న ఈ దేశంలో ఇలాంటి ఆచారాలు సంప్రదాయాలు మానవత్వాన్ని నింపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి ఉపసర్పంచ్ జంగా శ్రీనివాస్ రెడ్డి వార్డు సభ్యులు కక్కెర్ల సంజీవ్ కుమార్, వంతడుపుల దిలీప్ కుమార్, గ్రామ పెద్దలు కాశ బోయిన నరసయ్య తాళ్లపల్లి రాజయ్య తాళ్లపల్లి చిన్న చంద్రయ్య రామోజీ కృష్ణమాచారి, ఎనగందుల రాజయ్య,మెడబోయిన రాజయ్య,గందే వీరయ్య తోపాటు ఫకీర్ పాష తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని కలిసిన అంబేద్కర్ సంఘ నాయకులు



రామడుగు, జులై 28 (మనం న్యూస్)ః రామడుగు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన తోట తిరుపతిని శుక్రవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంటి శ్రీనివాస్, చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు జెట్టిపల్లిఅనిల్ కుమార్, రామడుగు మండల అధ్యక్షులు పర్ల పల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# బతుకమ్మ ఆట పాటలతో గ్రామపంచాయితీ కార్మికుల నిరసన



జమ్మికుంట, జులై 28 (మనం న్యూస్)ః తమ సమస్యలను పరిష్కారం కోసం గత 23 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొంటూ కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. శుక్రవారం స్థానిక గాంధీ చౌరస్తా వద్ద మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయితీ కార్మికులు బతుకమ్మ ఆటపాటలతో ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా హమాలి సంఘం అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సైతం ప్రాణాలను లెక్కచేయకుండా పనిచేసిన గ్రామపంచాయతీ కార్మికులకు ఎంత చేసిన తక్కువే అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ చొరవ తీసుకొని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల లోని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# కర్షకుల కడుపు కోతకే కాళేశ్వరం ప్రాజెక్టు

## చెన్నూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్

మంచిర్యాల, జులై 28 (మనం న్యూస్)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ రైతుల చావుకు కారణమవుతుందని, కమీషన్ల కొరకు నిర్మాణం చేసిన కాళేశ్వరం డిజైన్ మార్చి రైతులను ఆదుకోవాలని చెన్నూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రాజా రమేష్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం చెన్నూరు నియోజకవర్గంలోని ముంపు గ్రామాలను ఆయన సందర్శించి ప్రజలను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల కష్టాలను చూసి గుండె తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కర్షకుల కడుపు కోత కు నిర్మాణం చేసినట్టుగా వుంది అని, ముంపు గ్రామాల ప్రజలు పడుతున్న బాధలు స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ కు కనిపించడం లేదని విమర్శించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు పూర్తిగా నీటి మయం అయిన కనీసం పరామర్శించడానికి కూడా ఎమ్మెల్యే రాకపోవడం, ప్రజల కష్టాలను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. హైదరాబాద్ కే పరిమితమై అగ్ర నేతలకు ఊడిగం చేసే నాయకుడు స్థానిక ప్రజలకు అవసరం లేదని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో బాల్క సుమన్ ను నియోజకవర్గం నుండి తరిమికొట్టే విధంగా ప్రజలు తీర్పు ఇవ్వాలని, అధికార అహంకారంతో విర్రవీగుతూ నియోజకవర్గంలో నియంతలా వ్యవహరిస్తున్న ఆయనను ఇంటికే పరిమితం చేసి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దళిత బిడ్డగా పుట్టి నిజాం రజాకార్ల వ్యవహరిస్తూ ప్రజలను బానిసల్లా చూస్తున్నాడని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ, దాడులు చేస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని మండిపడ్డారు. ఉద్యమ బిడ్డగా ప్రజలను నమ్మించి ఎమ్మెల్యేగా ఎన్నికైన సుమన్ వేల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించాడని రాజారమేష్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని అభివృద్ధి చెన్నూర్ కి జరిగిందని ప్రచారం చేస్తున్న సుమన్ ఎక్కడ



అభివృద్ధి జరిగిందో చూపించాలని సవాల్ విసిరారు. పారిశ్రామిక ప్రాంతమైన కోల్ బెల్ట్ పట్టణంలో ప్రజలు రోడ్ల దుస్థితి చూసి ప్రాణాలు అరచేతిలో పట్టుకొని బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. లక్షల రూపాయల విలువైన వ్యవసాయ భూములు, నేడు ముంపుప్రాంతాలుగా మారాయని, వ్యవసాయం పై ఆధారపడి జీవనం సాగించే రైతులు పంటలు నీట మునిగి గుండెలు పగిలేలా ఆర్తనాదాలు పెడుతున్న సుమన్ కు వినిపించడం లేదా అని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజల కష్టాలు తీర్చి, అమరుల త్యాగం ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆకాంక్షను సఫలం చేసే విధంగా పాలన సాగుతుందని భరోసా ఇచ్చారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



జగిత్యాల, జులై 28 (మనం న్యూస్)ః పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆశ్రయం పొందుతున్న వారిని పరామర్శించిన ఆమె, వసతులు, ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో అరవిందనగర్ కు చెందిన గర్భిణీ రక్షిత ఆశ్రయం పొందుతుండగా మోతెవాడ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు స్వాతి ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సిబ్బందికి సూచించారు. మెరుగైన చికిత్స కోసం రక్షితను వైద్య సిబ్బంది 108 వాహనంలో జగిత్యాల మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అలాగే కేంద్రంలోని పిల్లలు, తదితరులకు పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో మోతెవాడ అర్బన్ ఆసుపత్రి సూపర్‌వైజర్ సుజన్ కుమార్, ఏఎన్ఎంలు శిరీష, పద్మ, ఆశా కార్యకర్తలు వసంత, లావణ్య, మంజుల, సంధ్య, విజయలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది గంగ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే





జగిత్యాల, జులై 28 (మనం న్యూస్)ః జగిత్యాల రూరల్ మండలం అనంతారం బ్రిడ్జిని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు పరిస్థితిని పరిశీలించిన ఆయన తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల ముకుందం, ఉప సర్పంచ్ మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు గాదె శ్రీనివాస్ , మండల యువజన కార్యదర్శి శ్రీపాల్, మైనారిటీ మండల ప్రెసిడెంట్ జహంగీర్, నాయకులు వాసాల మల్లేష్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తక్షణమే పరిహారం అందించాలి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ ఠాకూర్



గోదావరిఖని, జులై 28 (మనం న్యూస్): వర్షాలతో నష్టపోయిన జిల్లా రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో నష్టపోయిన కుటుంబాల కోసం ప్రతిపక్షాలు మాట్లాడితే రాజకీయం చేస్తున్నారని అధికార పక్ష నాయకులు మాట్లాడటం సరికాదని అన్నారు.గోదావరి నదికి ఇరుపక్కల కరకట్ట నిర్మించక పోవడం వల్లే నష్టం వాటిల్లిందని,పూర్తి బాధ్యత స్థానిక ఎమ్మెల్యే చందర్ వహించాలన్నారు.రామగుండంలో బూడిద చెరువు కట్ట తెగి ఇండ్లలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎమ్మెల్యే అనుచర వర్గం చేసిన బూడిద మాఫియా వల్ల నిరుపేదలు నష్టపోయారని ఆరోపించారు.నష్టపోయిన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని రాజ్ ఠాకూర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి,మహమ్మద్ ముస్తఫా,గట్ల రమేష్,యుగంధర్,తౌటం సతీష్,కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఐక్యత చాటేలా మొహర్రం వేడుకలు

చిగురుమామిడి, జులై 28 (మనం న్యూస్)ః చిగురుమామిడి మండలంలోని కొండాపూర్, రామంచ, ముది మాణిక్యం, రేకొండ, బొమ్మనపల్లి, సుందరగిరి, నవాబుపేట, ఇందుర్తి, ముల్కనూర్, చిగురుమామిడి, ఉల్లంపల్లి గ్రామాలలో మొహర్రం వేడుకలను మతాలకతీతంగా హిందూ ముస్లింల ఐక్యతను చాటేలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వేషధారణలతో ఆశన్న భూషణ అంటూ పాటలతో నాట్యాలతో మొహరం పండుగను నిర్వహించారు. పది రోజుల పాటు జరిగే మొహరం వేడుకల్లో ముస్లింలతో పాటు హిందువులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ఫీరిలను శోభాయాత్ర గా ప్రతి రోజు ఇంటికి తిప్పుతున్నారు. కుల మతాలకు అతీతంగా పీరీలకు కుడుకల పేరు డట్టీలు సమర్పించారు. ముస్లిం మత పెద్ద గుగ్గిలం ధూపం వేసి విభూది నొసటిపై పెట్టి ఆశీర్వదించారు.

## ఎస్సైని కలిసిన యాదవ సంఘం నాయకులు



కొత్తపల్లి, జులై 28(మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా కొత్తపల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దేశ్ చంద్రశేఖర్‌యాదవ్‌ను శుక్రవారం యాదవ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బండి మల్లన్న యాదవ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ కొమురయ్య యాదవ్ ,బీసీ రాజ్యాధికారి సమితి జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న, బిసి రాజ్యాధికార సమితి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆరెల్లి గోవర్ధనగిరి, నాయకులు కాల్వ మల్లేష్ యాదవ్ ,గాదం పరశురాం యాదవ్, మల్లేష్ యాదవ్ శీతాల శ్రీశైలం, బండారుపల్లి సంపత్ గౌడ్, సదానందం, దాడి రాజు యాదవ్ పాల్గొన్నారు.

## వర్షపు నీటిని డ్రైనేజీలకు తరలించాలి

### మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్

మెట్ పల్లి, జులై 28 (మనం న్యూస్)ః వర్షాల వల్ల నిలిచిన నీటిని కచ్చ నాళాలు ఏర్పాటు చేసి వరదను డ్రైనేజీల్లో కలపాలని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ పారిశుధ్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం పట్టణంలోని 12, 20వ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల వల్ల వార్డులలో ఎక్కడైనా నీరు నిలిచిపోయి ఉంటే స్థానికులు మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని విస్డమ్ స్కూల్ దగ్గర వర్షం కారణంగా వరద ఉధృతి కొనసాగుతుండడంతో, ఆ ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ముజీబ్, నరసయ్య, పారిశుద్ధ సిబ్బంది



పాల్గొన్నారు.

# మంత్రి గారూ.. ఇదేనా అభివృద్ధి

**- నెల రోజులకే కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కుంగిపోయింది**

**- సైడ్ వాల్స్‌కు బీటలు**

**: నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి**



కరీంనగర్, జులై 28 (మనం న్యూస్): కరీంనగర్‌లో అభివృద్ధి మాటున అవినీతి జరుగుతోందని, నెల రోజుల క్రితం ప్రారంభించిన కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కుంగిపోవడమే దీనికి నిదర్శనమని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని పదే పదే ప్రకటనలిస్తోన్న మంత్రి గంగుల కమలాకర్ లోపభూయిష్టంగా నిర్వహించిన ఈ పనుల గురించి నోరు విప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు దుస్థితిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో చేపడుతోన్న అభివృద్ధి పనుల నిర్వహణలో నాణ్యత లోపించి ప్రారంభించిన నెల రోజులకే ఎక్కడికక్కడ కుంగిపోవడం, పగిలిపోవడం, బీటలుపారడం సర్వసాధారణంగా మారిందని విమర్శించారు. కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నెల రోజులకే కుంగిపోయి సైడ్ వాల్స్ పగిలిపోయాయని, అవి కనిపించకుండా కవర్లు వేసి దాచే ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు. వాహనాలు వెళ్లకుండా టిప్పర్ అడ్డంపెట్టి పోలీసులను ఉంచి, అవినీతి భాగోతం బయట పడకుండా ప్రయత్నం చేస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల పట్ల మంత్రికి చిత్త శుద్ధి ఉంటే కాంట్రాక్టర్ పై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇదే విధంగా మానేర్ రివర్ ఫ్రంట్ చెక్ డ్యాంలు కొట్టుకుపోయాయని, స్మార్ట్ సిటీ పనులు నాణ్యత లోపం వల్ల ఫుట్ పాత్ టైల్స్ ఎక్కడికక్కడ ఊడిపోతున్నాయని, కూడళ్ల అభివృద్ధి చాటున పెద్ద ఎత్తున స్కాం జరిగిందని వీటన్నిటికి మంత్రి గంగుల కమలాకర్ భాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్, శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, గడ్డం విలాస్ రెడ్డి, దన్న సింగ్, సయ్యద్ ఖమ్రొద్దీన్, ఎండి చాంద్, చంద్రయ్య గౌడ్, జీడి రమేష్,దండి రవీందర్, ముక్క భాస్కర్, మెతుకు కాంతయ్య, నెల్లి నరేష్, షేక్ షెహెన్షా, మామిడి సత్యనారాయణ రెడ్డి, కంకనాల అనిల్ కుమార్, తమ్మడి ఎజ్రా, మహమ్మద్ భారీ, శ్రీకర్, ఇమామ్, జిలకర రమేష్, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి ప్రతిష్టాత్మక ఎపిజె అబ్దుల్ కలాం అవార్డు



కరీంనగర్, జులై 28 (మనం న్యూస్): అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డికి హిమాక్షర రాష్ట్రీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అవార్డును అందించారు. పశ్చిమబెంగాల్ లోని డార్జిలింగ్‌లోని ప్రముఖ సంస్థ అయిన హిమాక్షర రాష్ట్రీయ సాహిత్య పరిషత్ నిర్వహించిన 15వ అంతర్జాతీయ సదస్సులో అధ్యక్షులు డాక్టర్ ఇషార్ గుణేష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వర్ష, ఇతర ప్రతినిధుల చేతులమీదుగా విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తోన్నందుకు గాను నరేందర్ రెడ్డికి అవార్డునందించి, ఘనంగా సత్కరించారు.

## కోమల్ రెడ్డికి ఘన సన్మానం



హుజురాబాద్ రూరల్, జులై 28 (మనం న్యూస్): ఆర్డీవోగా పదోన్నతి పొందిన స్థానిక తహసీల్దార్ సిహెచ్.కోమల్ రెడ్డిని తెలంగాణ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు పోలంపెల్లి ఆదర్శన్ రెడ్డి, ఆయన సతీమణి రజనీ, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ళ తిరుపతి, హుజురాబాద్ మండల శాఖ అధ్యక్షులు పొద్దుటూరి కిషన్ రెడ్డి తదితరులు కోమల్‌రెడ్డికి పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సైని కలిసిన కురుమ సంఘం నాయకులు



కొత్తపల్లి, జులై 28 (మనం న్యూస్): కొత్తపల్లి ఎస్ఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దేశ్ చంద్రశేఖర్ ను పట్టణ కురుమ సంఘ నాయకులు శుక్రవారంమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కురుమ సంగం అధ్యక్షులు పెద్ది బీరయ్య, గౌరవ అధ్యక్షులు కెంచ లక్ష్మీపతి,పెద్ది ధర్మయ్య, చిట్యాలరి శ్రీనివాస్, పుల్ల, రాజు, చిట్యాలరి, బీరయ్య శేవల్ల మల్లేశం, కూకట్ల, కుమార్, కెంచా చంద్రమౌళి, చిట్యాలరి, రాజమల్లు,తొంటి, కుమార్, కూకట్ల మల్లేశం, మకాల, అంజయ్య, తదితర కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలి

**జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి**



రామగిరి,జూలై 28 మనం న్యూస్ : గత పదిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పనులు నిలిచిపోయి నిస్సాయస్థితిలో ఉండి ఇల్లు గడవక ఇబ్బందులు పడుతున్న భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం నాడు రామగిరి మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న కార్మికుల దగ్గరకు నేరుగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లేబర్ కార్డు ఉన్న కార్మికులకు సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. తద్వారా స్వామి మాట్లాడుతూ రోజువారి దినసరి కూలీలుగా పనిచేస్తున్న కార్మికులను తక్షణ సాయం కింద ప్రభుత్వం వెంటనే నిత్యవసర సరుకులను అందించాలని వెల్ఫేర్ బోర్డులో సభ్యత్వం తీసుకున్న కార్మికులకు తక్షణ సాయం కింద 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలని వలస వచ్చిన కార్మికులకు పునరావాసం ఏర్పాటుచేసి వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించాలన్నారు. సెస్ ద్వారా కార్మికశాఖకు వచ్చిన నిధులను కార్మికులకు ఉపయోగించాలని కార్మికుల పనిముట్లు కొనుక్కునేందుకు బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కార్మికుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకోని జిల్లాకు ఒక హాస్పిటల్ కట్టించి మెరుగైన వైద్యం అందించాలని కార్మికుల పిల్లల చదువుకోసం కార్పొరేట్ విద్య అందించాలని 55 సంవత్సరములు దాటిన కార్మికునికి ఐదువేల రూపాయల పెన్షన్ విధానం అమలు చేయాలని కార్మికులకు ఇస్తానన్న లక్ష లక్ష బైకులను వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వారి వెంట నాయకులు ఎస్కే షరీఫ్ వెంగళ రాములు తదితర కార్మికులు ఉన్నారు.

## పార్వతి బ్యారేజీని సందర్శించిన జిల్లా అధికారులు



మంథని,జూలై 28 మనం న్యూస్ : మంథధని మండలంలోని సిరిపురం పార్వతి బ్యారేజీ నీ శుక్రవారం జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా పార్వతి బ్యారేజ్‌కు వస్తున్న వరద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల పార్వతి బ్యారేజ్‌కు 8 లక్షల 80 వేల క్యూసెక్కుల వరద వస్తుందని,బ్యారేజీ 74 గేట్లు తెరిచి వరద దిగువకు విడుదల చేస్తున్నామని అధికారులు వివరించారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దానికి అనుగుణంగా దిగువ ప్రాంతానలు అలర్ట్ చేయాలని ప్రత్యేక అధికారి,జిల్లా అధికారి సూచించారు. ఈ పర్యటనలో కాళేశ్వరం ప్రాజెక్టు ఇ ఎన్ సి నల్ల వెంకటేశ్వర్లు,ఎస్ ఈ కరుణాకర్,ఈఈ ఓంకర్ సింగ్,డీఈ లక్ష్మీనారాయణ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి టు ఉపరితల గనిని సందర్శించిన జిఎం మార్కెటింగ్



రామగిరి,జూలై 28 మనం న్యూస్ : సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ మార్కెటింగ్ కే.సూర్యనారాయణ రామగుండం-3 ఏరియాలో ఓసిపి-2 ఉపరితల గనిని శుక్రవారం సందర్శించి,పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్గాల వలన ఓసిపి-2 లో నిలిచిన నీటిని పరిశీలించి,పంపుల ద్వారా బయటికి పంపించే విధానాన్ని వ్యూ పాయింట్ నుండి పరిశీలించారు. వర్షానికి ఎక్కువగా నీరు నిలవకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ,అందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని,బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలుగ కుండా తగిన చర్యలు చేపట్టాలని,ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీరితో పాటు ఎస్ఓ టు జిఎం జి.రఘుపతి,ఎస్ ఓ ఎం మార్కెటింగ్ సుందర్ రాజు,మేనేజర్ కెవి రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనాలోచిత విధానంతో భారీ నష్టం

- అన్ని విధాలుగా నష్టపోతున్నా రైతన్నలు
- నష్టపోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందించాలి
- వరద నష్టం పైన అధికారులు అంచనా వేయాలి
- మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు



మంథని,జూలై 28 మనం న్యూస్ : మంథని మండలంలోని చిన్నోదాల,గోపాల్‌పూర్,ఎక్లాస్‌పూర్,ఖానాపూర్,మంథని గ్రామాలలోని పంట పొలాలను శుక్రవారం మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తిరుగుతూ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబును మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రాంతానికి వరదా రాకుండా శాశ్వత పరిష్కారం చేయాలనీ మంథని చెక్ డ్యాం నుండి వర్షాల వరద నీరు రివర్స్ రావడముతో మంథని ప్రాంతానికి నష్టం జరుగుతుం దని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఎల్ మడుగు కొండల మధ్య వెడల్పు తక్కువ ఉండటం వల్ల నీరు రివర్స్ వచ్చి మంథని,ఎక్లాస్‌పూర్,ఖానాపూర్ గ్రామాలకు చాలా నష్టం జరుగుతుందని మళ్లీ వర్షాలు పడితే నష్టం జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.ప్రతి సంవత్సర ఈ పరిస్థితులు వస్తున్నద్దన దీనికి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేయాలనీ ఆయన అన్నారు. వరద నీరు మంథని టౌన్‌కు చేరకుండా కరకట్ట నిర్మాణం చేసిన ఉపయోగం లేకుండా పోతుందనీ శ్రీధర్‌బాబు ఈఈతో మాట్లాడారు. బొక్కల వాగు వరద నీరు టౌన్ లోకి రాకుండా శాశ్వత పరిష్కారం చేయాలనీ ఆయన అధికారులకు తెలిపారు. ప్రభుత్వ అనాలోచిత విధానంతో భారీ నష్టం జరిగిందని అన్ని విధాలుగా రైతన్నలు నష్టపోతున్నారని ఆయన అన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందించే విధంగా అధికారులు అంచనా వేయాలన్నారు. ప్రతి సంవత్సరం వరదలు వస్తా ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాన్ని ఎవరు ఆపలేరనీ,ఇక్కడ జరుగుతా ఉన్నది యావత్తు మానవ తప్పిదం అని అన్నారు. అధికార యంత్రం గత వరదల వల్ల నేర్చుకున్న అంశాలు చాలా ఉన్నాయని దురదృష్టవశాత్తు ప్రకృతి వైపరీత్యం వల్ల వరదలు వస్తే కాళేశ్వర ప్రాజెక్ట్ సంబంధించిన అధికారులు ఇంజనీరింగ్ అధికారులు వరదలు వస్తే ఏలాంటి కార్యచరానా తీసుకోవాలని ఇప్పటి వరకు ఎలాంటి మాన్యువల్ తీసుకోలేదనీ శ్రీధర్‌బాబు అన్నారు. ఇండ్లు కూలిపోయిన వారికి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు శశిభూషణ్ కాచే,ఒడ్నాల శ్రీనివాస్,పేరవేన లింగయ్య,మంథని సత్యం,నాగుల రాజయ్య,లింగాల చిన్న ఆశాలు,సుంకరి మల్లి కార్జున్,జంజర్ల మొగిలి,మోతుకు రాజబాపు,మోతుకు సంతోష్,చంద్రు రాజమల్లు,దీకొండ లక్ష్మణ్,కొప్పుల భూమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సుల్తానాబాద్ ఎంపీపీ బాలాజీరావు



సుల్తానాబాద్,జూలై 28 మనం న్యూస్ : గత పదిరోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల నీరు కలుషితమై సీజనల్ వాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుల్తానా బాద్ ఎంపీపీ బాలాజీరావు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామంలో వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని నీరు నిలువ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ లోకిని కోమల,డాక్టర్లు,ఏ.ఎన్.ఎంలు,ఆశవర్కర్లు,గ్రామప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మీడియాను, విద్యార్థి సంఘాల పట్ల ప్రభుత్వ ఉత్తర్వులు సరైంది కాదు

లొసుగులు బయటపడతాయనే ఆంక్షలు విధిస్తున్నారు

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్



సిరిసిల్ల అర్బన్, జూలై 28 (మనం న్యూస్): విద్యా సంస్థల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియాను ఆహ్వానిం చవద్దని ప్రభుత్వం ఉత్వరులను జారీ చేయడం సరైంది కాదని డెమొక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అ ధ్యక్షులు గాంతుల మహేష్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న నిర్లక్ష్య ధోరణి, లొసుగులు బయటపడతాయనే భయంతో నే ఆంక్షలు విధించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీల పాత్ర పోషించిన విద్యార్థి సం ఘాలు, మీడియాపై ఇలాంటి ఆంక్షలు పెట్టడం సిగ్గుచేటని వ్యాఖ్యా నించారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక పాఠశాలలు శిథిలావస్థలలో ఉన్నాయని, అనేక పాఠశాలలు విద్యార్థులు సమస్యల వలయంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలపై స్పందిస్తూ పరిష్కారం దిశగా పోరాటాలు సాగించే విద్యార్థి సంఘాలను, లొసుగులను బయటపెడుతూ సమాజ అభివృద్ధికి తోడ్పడు తున్న జర్నలిస్టులను కట్టడి చేసే దిశగా ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కల పంపిణీ



సుల్తానాబాద్,జూలై 28 మనం న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో గణేష్‌నగర్‌కాలనీలో ఏర్పా టగు చేసిన కార్యక్రమంలో మానవాళి మనుగడకు చెట్ల యొక్కప్రాముఖ్యత,వాటి పరిరక్షణను వివరిస్తూ,కాలనీ వాసులకు ఉసిరి,నేరుడు,జామ,వేప మొక్కలతో పాటు పూల మొక్కలను అందజేశారు. అనంతరం క్లబ్ సభ్యులచే పూల మొక్కలు నాటిం చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్,జూలూరి అశోక్,కోశాధికారి రాయిల్ల నవీన్,తమ్మనవేణి సతీష్,కాలనీ వాసులు వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి రాజకీయ యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్ కలెక్టరేట్, జూలై 28 (మనం న్యూస్): పద్మశాలీల రాజ్యాధికార సాధనకోసం వచ్చే నెల 13వ తేదీన కోరుట్ల నిర్వహించనున్న పద్మశాలి రాజకీయ యుద్ధభేరి వాల్ పోస్టర్‌ను పద్మశాలీ సంఘ నాయకులు శుక్రవారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలను ప్రభావితం చేసే సంఖ్యలో ఉన్న పద్మశాలీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ప్రతి ఎన్నికల్లో పద్మశాలీలను రాజకీయ పక్షాలు చిన్న చూపు చూస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలీల సంక్షేమం కోసం పాలకులు సంక్షేమ పథకాల అమలు చేయడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. యావత్ పద్మశాలీల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఆగస్టు 13న నిర్వహించనున్న ఛలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి ప్రతి ఒక్కరూ హాజరై దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం సమన్వయకర్త రామ శ్రీనివాసు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల బాలరాజు, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు భోగ వెంకటేశ్వర్లు, జిల్లా సమన్వయకర్త అడిచెర్ల శ్రీనివాస్, మహిళ సంఘం నాయకురాలు ఐల ప్రసన్న, కో-కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జక్కని ఉమాపతి, ప్రచార కార్యదర్శి పోరండ్ల రమేష్, యువజన సంఘ రాష్ట్ర నాయకుడు మామిడాల అనిల్ కుమార్, హుజురాబాద్ మండల కన్వీనర్ సంగెం సత్యనారాయణ, రాష్ట్ర నాయకుడు బండారు సదానందం, పాపా రాష్ట్ర నాయకుడు గోలి వినోద్ కుమార్, గాలి శంకర్ కుమార్, పోతరాజు సంపత్, చిందం అనిల్, దుస నరేందర్, కొక్కుల గోవర్దన్, ఎలిగేటి శ్రీనివాసు, పిస్కాలక్ష్మి నారాయన, వడ్లకొండ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## లెజెండ్ పాఠశాలనా?.. ఐఐటి అకాడమీనా..?

అకాడమీ పేర్లతో నిబంధనలకు నీళ్లొదులుతోన్న విద్యాసంస్థలు


నిద్రమత్తులో విద్యాశాఖ అధికారులు

టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రవీందర్




కరీంనగర్, జులై 28 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలు ఒలంపియాడ్, ఇంటర్నేషనల్, ఐఐటి అకాడమీ లాంటి తోక పేర్లు పెట్టుకుని నిబంధనలకు నీళ్లొదులుతూ విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాని టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలకు తోకపేర్లు పెట్టరాదని విద్యాశాఖ స్పష్టమైన ఆదేశాలు ఉన్నా పలు పాఠశాలల యజమానులు పట్టించుకోవడం లేదన్నారు. వీటిని నిలువరించాల్సిన విద్యాశాఖ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టక నిద్రమత్తులో ఉన్నారని విమర్శించారు. స్థానిక భగత్ నగర్ లోని లెజెండ్ పాఠశాల యాజమాన్యం ఐఐటి అకాడమీతో పాఠశాలను నిర్వహిస్తోందని, దీంతో పాటుగా నగరంలోని అనేక పాఠశాలలు తోక పేర్లతో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మభ్యపెడుతూ ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని గతంలో జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికిని ఇప్పటివరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదని రవీందర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న లెజెండ్ పాఠశాల పేరు మార్చి లెజెండ్ ఐఐటి అకాడమీ గా కొనసాగిస్తున్నప్పటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు కళ్ళు తెరిచి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి తోక పేర్లతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టిఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## పలు గ్రామాలలో పర్యటించిన వ్యవసాయ అధికారులు



మంథని,జూలై 28 మనం న్యూస్ : భారి వర్షాల వరదల కారణంగా మంథని మండలంలోని కాసిపేట, ఉప్పట్ల ,పోతారం,విలోచవరం, మంథని, ఎక్లాస్ పూర్, వెంకటాపూర్ గ్రామాలలో శుక్రవా రం వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి మునిగిన పంట వివరాలను సేకరించారు. పత్తి 575, వరి 725 ఎకరాలు నీట మునిగినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శివకుమార్,మధుకర్,సుధీర్,సాగర్,అనూష,తదితరులు పాల్గొన్నారు.

# సత్వరమే సహాయక చర్యలు చేపట్టాలి

- ఇసుక మేటలు వేసిన పొలాల్లో సర్వే చేయాలి
- యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలి
- జిల్లా ప్రత్యేక అధికారి,కలెక్టర్‌తో జెడ్పీ చైర్మన్ సమీక్ష



మంథని,జూలై 28 మనం న్యూస్ : బారీ వర్షాలు,వరదలతో ముంపుకు గురైన ప్రాంతాల్లో వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ సంగీత సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాను జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కోరారు.శుక్రవారం ఎన్‌టిపిసి ఇల్లెందు గెస్ట్ హౌజ్‌లో జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ సంగీత సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లతో ఆయన ప్రత్యేక సమావేశమై వరద ముంపు ప్రాంతాల్లో చర్యలపై చర్చించారు. భారీ వర్షాలతో గోదావరి,మానేరు నదులు ఉధృతంగా ప్రవహించడంతో గోదావరి,మానేరు పరివాహక ప్రాంతాల్లో పంటల పొలాలు,ఇండ్లకు నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మానేరు నది పరివాహక ప్రాంతాల్లో వరద నీటితో పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయని,ఇసుక మేటలు వేసి నష్టపోయిన పంట పొలాల సర్వేకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా వ్యవసాయానికి సంబంధించిన అనేక గ్రామాల్లో వరద ఉధృతికి విద్యుత్ స్థంబాలు,వైర్లు నెలమట్టమై విద్యుత్ సరఫరా నిలిచి పోయిందని,ఈ క్రమంలో యుద్ధప్రాతిపదికన ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునర్ధురించేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. వరదలతో ఇబ్బందులు పడ్డ రైతులకు,ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టి వారికి సాయం అందించాలని ఆయన వారికి కోరారు. మానేరు,గోదావరి నదులు ప్రవహించే మంథని నియోజకవర్గంలోని పరివాహన మండలాలు,గ్రామాల్లో పర్యటించి సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా ప్రత్యేకె అధికారి,జిల్లా కలెక్టర్‌లను కోరారు. జెడ్పీ చైర్మన్ వెంట ఏఎంసి చైర్మన్ దాసరి రాజలింగం పాల్గొన్నారు.


మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**మంచిర్యాల జిల్లా:** మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, నస్పూర్, హాజీపూర్, లక్షేటిపేట్, దండెపల్లి, జన్నారం, కోటపల్లి, వేమనపల్లి, జైపూర్, భీమారం, కన్నెపల్లి, నెన్నెల్, భీమిని, తాండూర్, కాసిపేట,

**ఆసిఫాబాద్ జిల్లా:** కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాలా, చింతలమానెపెల్లి, పెంచికలపేట్, బెజ్జూరు, దహేగాం, రెబ్బెన. వాంకిడి, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు), తిర్యాని.

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**నిర్మల్ జిల్లా:** నిర్మల్, ముథోల్, ఖానాపూర్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

**ఆదిలాబాద్ జిల్లా:** అదిలాబాద్, బోథ్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నం:
సెల్ : 96666 99086, 83339 98076